

జీవించేందుకే మనిషి తినాలి
సమాజ సంక్షేమానికి జీవించాలి
- డాక్టర్ బిఆర్ అంబేద్కర్


REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com



## పాఠకులకు విజ్ఞప్తి

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రిక నందు తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి. మా మెయిల్ ఐడీ :
janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 7013030690



సంపుటి : 4 | సంచిక : 297 | ఎడిటర్ : నరేష్ సాకే | తేది : 11-05-2025 | పేజీలు : 5


# దేశమే ముందు

- దేశానికి కష్టమొస్తే కలిసి నడవాలి..
- ప్రపంచాన్ని పీడిస్తున్న ఉగ్రవాదం
- త్రివిధ దళాలకు మద్దతుగా ఉందాం
- కాల్పుల విరమణ శుభపరిణామం
- కేంద్రానికి అండగా ఉంటాం: బాబు
- కుల మతాల ఐక్యతే బలం: పవన్
-రాజ్‌భవన్‌లో సర్వమత సమావేశం
- పాల్గొన్న సీఎం, డిప్యూటీ సీఎం



అమరావతి, మే 10 (జనస్వరం) : ''దేశానికి కష్టమొస్తే సంఘటితంగా ఉండటంతోపాటు కలిసికట్టుగా నడవాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. మనం ఏ పరిస్థితుల్లో ఉన్నా దేశానికి కష్టమొస్తే దేశమే ముందు అనేది అందరి నినాదం కావాలి.'' అని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. విజయవాడలోని రాజ్‌భవన్‌లో గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన 'ఇంటర్ ఫెయిత్'(సర్వమత) కార్యక్రమం నిర్వహించారు. ఈ సీందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రపంచాన్ని పీడిస్తున్న అతిపెద్ద సమస్య ఉగ్రవాదమని, దేశ అనిశ్చితికి.. ఆర్థిక ఇబ్బందులకు ఉగ్రవాదం, తీవ్రవాదం కారణమవుతున్నాయని పేర్కొన్నారు. ''పహల్గాం ఉగ్రదాడి కేవలం పర్యాటకులపై జరిగింది కాదు. దేశ శాంతిసుస్థిరతలపై జరిగిన దాడి. కులమతాలకు అతీతంగా ఇలాంటి చర్యలను ఖండించాలి. దేశం కోసం పోరాడి మురళీనాయక్ వీరమరణం పొందటం బాధాకరం. మతవిద్వేషాలు లేని రాష్ట్రం మన ఏపీ. అందుకే ఇక్కడ అన్ని మతాల ప్రతినిధులతో కలసి సమావేశం ఏర్పాటు చేసుకున్నాం. ఉగ్రవాదంపై పోరులో త్రివిధ దళాలకు మద్దతుగా ఉందాం. ఎట్టకేలకు రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ప్రకటన ఈ సమావేశం జరిగే సమయంలో రావడం శుభపరిణామం. కాల్పులు విరమిద్దామని పాకిస్థాన్ కోరడంతో భారత్ అంగీకరించింది. కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్నా తెలుగుజాతి అండగా ఉంటుంది.'' అని చంద్రబాబు అన్నారు.

**ఐక్యత చాటుదాం : పవన్ కల్యాణ్**

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. దేశానికి కష్టమొస్తే అందరం ఐక్యంగా ఉంటామని చాటేందుకే ఈ సమావేశం నిర్వహిస్తున్నామని అన్నారు. ''కష్టకాలంలో అందరూ ఐక్యంగా ఉండటమే మన బలం. ఏదైనా సమస్య వస్తే దేశంలో ప్రతి ఒక్కరూ కులమతాలకు అతీతంగా ముందుకొస్తారు. అదే ఈ దేశ గొప్పతనం. ఎదుటివారు దాడి చేస్తే వాటిని ఎదుర్కోనేందుకు యుద్ధం తప్పదు. మన సైన్యానికి మనమంతా అండగా ఉండాలి.'' అని తెలిపారు. హెూం మంత్రి అనిత మాట్లాడుతూ.. ''ఏ మహిళలను ముష్కరులు కన్నీళ్లు పెట్టించారో అదే మహిళాశక్తిని ప్రపంచానికి చాటేందుకు ఇద్దరు మహిళా అధికారులను ముందుపెట్టి పాకిస్థాన్‌పై పోరు నడిపించడం గర్వించదగ్గ విషయం.'' అని అన్నారు.

**త్యాగాలు చిరస్మరణీయం : గవర్నర్**

అన్ని మతాలవారు కేంద్ర ప్రభుత్వానికి, సైన్యానికి సంపూర్ణ మద్దతు ప్రకటించడం చాలా సంతోషకర పరిణామమని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన వారి త్యాగాలు చిరస్మరణీయమని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ స్వాగతోపన్యాసం చేశారు. డీజీపీ హరీశ్ కుమార్‌గుప్తా.. భద్రతాదళాల సన్నద్ధతను వివరించారు. పాక్ కాల్పుల్లో వీరమరణం పొందిన మురళీ నాయక్‌కు మౌనం పాటించి నివాళులర్పించారు.

**జాతీయ రక్షణ నిధికి అయ్యన్న విరాళం**
**నెల జీతం రూ.2.17లక్షలు అందజేసిన స్పీకర్**

జాతీయ రక్షణ నిధికి తన నెల వేతనం రూ.2.17లక్షలను విరాళంగా(ఆన్‌లైన్‌లో) అందజేసినట్టు ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు శనివారం తెలిపారు. దేశ రక్షణ కోసం ప్రాణాలు పణంగా పెట్టి పోరాడుతున్న వీర జవాన్ల సంక్షేమానికి తన వంతు సాయంగా అందజేసినట్లు చెప్పారు. ఉగ్రవాద నిర్మూలనకు దేశ సాయుధ దళాలు చేస్తున్న పోరాటం ప్రతి భారతీయుడిలోనూ స్ఫూర్తిని రగిలిస్తోందని ఆయన పేర్కొన్నారు.

# అగ్నివీరా అమర్‌రహే

- స్వగ్రామానికి మురళీనాయక్ పార్థివదేహం
- మంత్రి సవిత, మహారాష్ట్ర మంత్రి నివాళి
- దారి పొడవునా భారీగా తరలివచ్చిన జనం
- నేడు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు
- తల్లిదండ్రులకు అప్పగించిన సైనికాధికారులు
- బెంగళూరు ఎయిర్‌పోర్టు నుంచి కళ్లి తండాకు
- హాజరుకానున్న కిషన్ రెడ్డి, పవన్, లోకేశ్



**పుట్టపర్తి/బెంగళూరు, మే 10 (జనస్వరం) :** పాకిస్థాన్ సైనికులతో పోరాడుతూ జమ్ముకశ్మీర్‌లో అమరుడైన అగ్నివీర్ జవాన్ మురళీనాయక్ పార్థివదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. బెంగళూరు ఎయిర్‌పోర్టు నుంచి శనివారం రాత్రి శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలంలోని కళ్లి తండాకు తీసుకొచ్చారు. సైనికాధికారులు మురళీనాయక్ పార్థివదేహాన్ని ఆయన తల్లిదండ్రులు శ్రీరామనాయక్, జ్యోతిబాయికి అప్పగించారు. ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న మురళీనాయక్ గురువారం అర్ధరాత్రి రాజౌరి సెక్టార్‌లో జరిగిన ఎదురుకాల్పుల్లో అమరుడైన సంగతి తెలిసిందే. ఢిల్లీ నుంచి ఇండిగో విమానంలో ఆయన పార్థివదేహాన్ని బెంగళూరు ఎయిర్‌పోర్టుకు తీసుకొచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి సవిత, మహారాష్ట్ర నుంచి మంత్రి ఉదయ్ సామంత్ విమానాశ్రయంలో మురళీ నాయక్ పార్థివదేహానికి నివాళులర్పించారు. కర్ణాటక తరఫున దేవనహల్లి తహసీల్దారు హాజరయ్యారు. అనంతరం ఎయిర్‌పోర్టు నుంచి రాష్ట్ర సరిహద్దు దాకా జీరో ట్రాఫిక్ మార్గం ఏర్పాటు చేసి పార్థివదేహాన్ని ఆర్మీ వాహన కాన్వాయ్‌లో తరలించారు. కాన్వాయ్ వెంట మంత్రి సవిత వచ్చారు.

**దారి పొడవునా ఘన నివాళి :**

మధ్యాహ్నం రెండు గంటలకు బెంగళూరు ఎయిర్‌పోర్టు వద్ద ప్రారంభమైన ర్యాలీ రాత్రి 9.30 గంటల వరకూ కొనసాగింది. దారి పొడవునా జనం పెద్ద ఎత్తున తరలివచ్చి నివాళులు అర్పించారు. జాతీయ జెండాలు చేతబూని వాహనాలపై పూలు చల్లారు. యువకులు జాతీయ జెండాలతో బైక్ ర్యాలీలు నిర్వహించారు. కర్ణాటకలో చిక్కబళ్లాపుర, బాగేపల్లి తదితర ప్రాంతాల్లో జై జవాన్, మురళీ నాయక్ అమర్‌రహే అంటూ ప్రజలు నినదించారు. బాగేపల్లి ఎమ్మెల్యే సుబ్బారెడ్డి సహా వందలాది మంది తరలివచ్చి నివాళులు అర్పించారు. శ్రీసత్యసాయి జిల్లా సరిహద్దులో కొడికొండ చెక్‌పోస్టు వద్ద హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యేలు కందికుంట వెంకటప్రసాద్, ఎంఎస్ రాజు, పరిటాల సునీత, టీడీపీ జిల్లా అధ్యక్షుడు అంజినప్ప, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, వేలాది మంది జనం కన్నీటి నివాళులు అర్పించారు.


**మహారాష్ట్రలో మురళి విగ్రహం :**

మురళీనాయక్ విగ్రహాన్ని మహారాష్ట్రలో ఏర్పాటు చేయడానికి శివసేన పార్టీ తరఫున ప్రభుత్వంతో మాట్లాడుతామని ఆ రాష్ట్ర మంత్రి ఉదయ్ సామంత్ తెలిపారు. కళ్లి తండాలో మురళీనాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మురళీనాయక్ తల్లిదండ్రులు శ్రీరామనాయక్, జ్యోతిబాయిని పరామర్శించి ధైర్యం చెప్పారు. వీడియో కాల్‌తో మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండేతో మాట్లాడించారు. జవాన్ కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని, మహారాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. మురళీనాయక్ మహారాష్ట్రలో జన్మించినందున తమ రాష్ట్రంలో విగ్రహం పెట్టడానికి ప్రయత్నిస్తామని ఉదయ్ సామంత్ అన్నారు.

**నేడు అంత్యక్రియలు :**

మురళీనాయక్ అంత్యక్రియలు ఆదివారం స్వగ్రామం కళ్లితండాలో ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహిస్తారు. కలెక్టర్ చేతన్, ఎస్పీ రత్న, ఆర్డీఓ సువర్ణ పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, పెద్ద ఎత్తున జనం రానున్న నేపథ్యంలో ఎస్పీ రత్న ఆధ్వర్యంలో 500 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. వీరజవాన్ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, అనిత, అనగాని సత్యప్రసాద్, సవిత, సత్యకుమార్ యాదవ్ తదితరులు హాజరవుతారు.

## జీవితం - వి''చిత్రం''




## ఈ రోజు పంచాంగం వేళలు

తేదీ : 11 మే 2025,
తిథి : శుద్ధ చతుర్థశి (రా.08:04వ.కు),
నక్షత్రం : చిత్త (తె.03:16వ.కు)
బ్రహ్మ ముహూర్తం : తె.04:05ల తె.04:54
రాహుకాలం : సా.04:51ల సా.06:26,
యమగండం : మ.12:04ల మ.01:40,
వర్జ్యకాలం : ఉ.09:35ల ఉ.11:37

## ఈ రోజు నమాజ్ వేళలు

తేదీ : 11 మే 2025,
ఫజర్ : తెల్లవారుజామున గం. 04:37
సూర్యోదయం : ఉదయం గం. 05:52
జొహర్ : మధ్యాహ్నం గం. 12:16
అసర్ : సాయంత్రం గం. 03:31
మఘ్రిబ్ : సాయంత్రం గం. 06:40
ఇష : రాత్రి గం. 07:56





జన స్వరం

**విలేకరులు కావలెను**

''జనస్వరం'' ఈ-దినపత్రిక (వెబ్ పత్రిక) నందు పని చేయుటకు
రెండు తెలుగు రాష్ట్రాల్లో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి విలేకరులు కావలెను..
అసక్తి ఉన్న వారు సంప్రదించండి..

సాయి కల్యాణ్
ఫోన్ నెం : 7013030690
మేనేజింగ్ డైరెక్టర్, జనస్వరం మీడియా

# మాతృదినోత్సవం : అమ్మ ప్రేమకు అక్షరాభిషేకం

ఈ ప్రపంచంలో తొలి ముళ్లదారిలో మధురమైన పూల పరిమళంలా మన జీవితంలో అడుగుపెట్టేది అమ్మ ప్రేమ. జీవిత పయనంలో మొదటి పాఠం నేర్పినది అమ్మ. మదిలోకి ప్రేమను, హృదయంలో ధైర్యాన్ని, చేతుల్లో శక్తిని నింపినది అమ్మ. అటువంటి అమ్మలను స్మరించుకునే ప్రత్యేక దినమే మాతృదినోత్సవం. ఈ దినం ద్వారా, అమ్మలందరికీ మనం మన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తాం.

**అమ్మ స్థానం.. అల్లుకోని బంధం :**

ఒక బిడ్డ కళ్లలో తొలిసారిగా ప్రతిఫలించే ప్రతిబింబం అమ్మ ముఖమే. చిన్నప్పటి నుంచి ప్రతి అడుగు ముందుకు వేసే దారిలో అమ్మ ఆధారం కనిపిస్తుంది. నిద్రలేపడం నుంచి చదువుకోమన్న డబ్బులు ఇచ్చే వరకు, ప్రతి చిన్న పని వెనుక అమ్మ ప్రేమ దాగి ఉంటుంది. ఈ ప్రపంచం ఎంతగా మారినా, అమ్మ ప్రేమ మాత్రం మారదు.

**అమ్మ ప్రేమ లక్షణాలు :**

స్వార్థరహిత ప్రేమ, నిరంతర త్యాగం, దివ్యమైన దయా ధార

**మాతృదినోత్సవం ఉద్భవం :**

మాతృదినోత్సవం మొదలైన కథ 20వ శతాబ్దపు అమెరికాలో ప్రారంభమైంది. అన్నా జార్విస్ అనే యువతి తన తల్లి ఉన్నత సేవలకు గుర్తుగా 1908లో మాతృదినోత్సవాన్ని ప్రారంభించింది. ఆమె ఆశయం ః అమ్మల త్యాగాలను గుర్తించాలనే భావన. 1914లో అప్పటి అమెరికా అధ్యక్షుడు వుడ్‌రో విల్సన్ మాతృదినోత్సవాన్ని అధికారికంగా మే రెండవ ఆదివారం జరుపుకోవాలని ప్రకటించారు. అలా ఈ సంప్రదాయం ప్రపంచం అంతటా వ్యాపించింది.

**భారతీయ సంస్కృతి, అమ్మ :**

మన సంస్కృతిలో తల్లి స్థానం అత్యున్నతం. వేదాలు "మాతృదేవో భవ" అనే పవిత్ర వాక్యాన్ని ప్రతిపాదించాయి. ఇది ఒక తల్లి స్థానాన్ని దేవత స్థాయిలో కీర్తించడం. భారతదేశ చరిత్రను పరిశీలిస్తే, మహానుభావుల విజయాల వెనుక ఉండే నిస్సిమ మాతృమూర్తుల ఆదర్శాలను చూడవచ్చు. గాంధీజీకి పుత్లీబాయి, శివాజీకి జిజాబాయి, వివేకానందునికి భువనేశ్వరి దేవి వంటి తల్లులు పెద్ద ప్రేరణగా నిలిచారు.

**అమ్మ జీవితంలో త్యాగ పాఠం :**

తల్లి అంటే జీవించే దేవత. తాను గడిపే ప్రతి క్షణాన్ని తన బిడ్డలకు అంకితం చేస్తుంది. తన ఆకలి గురించి మర్చిపోతూ, పిల్లల ఆకలిని తీర్చే తల్లి ప్రేమకు మితి లేదు.

**అమ్మ త్యాగాల కొన్ని రూపాలు :**

– రాత్రి నిద్రలేకపోయినా బిడ్డ ఆరోగ్యం కోసం మేలుకొనడం




– తన చిన్నపాటి కోరికలను పక్కన పెట్టి పిల్లల అవసరాల కోసం బడ్జెట్ మార్చడం

– పిల్లలు ఎదగడానికి తన కలల్ని త్యాగం చేయడం

**ప్రపంచవ్యాప్తంగా మాతృదినోత్సవం ఉత్సవాలు :**

**ప్రతి దేశంలో తల్లులకు గౌరవం ఇవ్వడం ఒక ప్రత్యేక సంస్కృతి భాగం :**

**అమెరికా :** మే రెండవ ఆదివారం కుటుంబంగా గడుపుతారు.

**ఇంగ్లాండ్ :** "మదర్స్ సండే"గా చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.

**జపాన్ :** పిల్లలు తల్లులకు కార్నేషన్ల పూలు ఇస్తారు.

**ఆస్ట్రేలియా :** తల్లుల కోసం ప్రత్యేక ఉదయం భోజనాలు ఏర్పాటు చేస్తారు.

ప్రపంచం ఏ మూలలో చూసినా.. అమ్మ ప్రేమకు మారుపేరే లేదు.

**ఈరోజు మన బాధ్యతలు :**

మాతృదినోత్సవం జరుపుకోవడం ఒక రోజు వేడుక కాదు, తల్లికి ప్రేమ చూపే ఒక బాధ్యత. మాతృదినోత్సవం రోజున తల్లిని ప్రత్యేకంగా గౌరవించడం ద్వారా.. మనం ఈ ప్రపంచానికి మమత అనే శక్తిని గుర్తు చేస్తాం.

**చేయవలసినవి :**

– తల్లితో సమయం గడపడం, ప్రేమపూర్వక ఉత్తరం రాయడం, చిన్న కానుకలతో ఆనందించడం,

– ఆరోగ్యపరంగా జాగ్రత్త పడడం, తల్లిని గర్వపడేలా మన జీవితాన్ని తీర్చిదిద్దడం

**మాతృదినోత్సవానికి అర్థం ఇచ్చే వాక్యాలు :**

"తల్లి ప్రేమ అనేది ప్రపంచంలోని ఏ శక్తికీ సమానం కాదు."

"తల్లి చేతి తడికి, మనిషి గుండె తడి పెరుగుతుంది."

"తల్లి ఆశీర్వాదమే.. మన జీవన విజయానికి నక్షత్రదీపం."

వ్యక్తిగత అనుభవం.. నా అమ్మ గుర్తులు

నా జీవితంలో తల్లి పాత్రను ఒక మాటతో వివరించలేను. చిన్నప్పుడు వేసవి ముసురుల్లో అమ్మ వరిస్తున్న కూలి చెమట గంధమే నాకెంతో

## ఎడిటోరియల్

మధురమైన సుగంధం. రాత్రి పగలు కష్టపడి, పిల్లల భవిష్యత్తుకు తల్లులు బలమవడం.. చూస్తే గర్వంగా, భావోద్వేగంగా ఉంది. అమ్మ చూపిన ధైర్యం, భరోసా, ప్రేమ నా జీవితపు పునాది.

మాతృదినోత్సవం.. సామాజిక ప్రాముఖ్యత :

– ఈరోజు పిల్లలు, కుటుంబం, సమాజం, నేటి తల్లుల కష్టాలను గుర్తించి వారికి గౌరవం ఇవ్వడం అత్యంత అవసరం.

– ఆర్థిక బలహీనతలు ఉన్న తల్లుల పరిస్థితి గురించి ఆలోచించాలి. వృద్ధాశ్రమాల్లో వున్న తల్లులకు మనం కనీస సాంత్వన ఇవ్వాలి.

మాతృదినోత్సవం అంటే.. హృదయపూర్వక అభినందనలకే కాదు, బాధ్యతలకు గుర్తింపు కూడా.

**తల్లి ప్రేమను గౌరవించండి :**

అమ్మ అనేది పదం కాదు.. జీవితం. చిన్నపాటి అభిమానం చూపడంలోనే పెద్ద ప్రేమ పరిమళిస్తుంది. మాతృదినోత్సవం ఒక గుర్తింపు మాత్రమే, కానీ అమ్మతో గడిపే ప్రతి క్షణం నిజమైన పండుగ.

**ముగింపు :**

ప్రపంచంలో ఏ నక్షత్రం ఎంత వెలిగినా,
తల్లి చూపు వితరణ దివ్యమైన వెలుగు.
ఆమె ప్రేమ, త్యాగం, ఆశీర్వాదం వల్లనే మనం ఉన్నాం.

ఈ మాతృదినోత్సవం సందర్భంగా, మనం అమ్మకు మన గుండె నిండిన ప్రేమను అర్పిద్దాం. మన జీవితాన్ని ఆమె ఆశయాలకు అంకితం చేద్దాం.

**చివర్లో చిన్న మధురమైన కవిత :**

"అమ్మ ఒడిలో ఓ చిన్న లోకం,
ప్రేమ పరిమళించిన ఓ స్వర్గధామం,
నిద్రలోని కలలకు అర్థం చూపిన చెంత,
అమ్మా... నీవు లేని ప్రపంచం వెలితి!"



**జమ్ము సాయి కల్యాణ్,**
**పొలిటికల్ అనలిస్టు,**
**మేనేజింగ్ డైరెక్టర్,**
**జనస్వరం మీడియా.**

## మాతృదినోత్సవ శుభాకాంక్షలు

తన గర్భం నుండి భూమి మీదకి తీస్కుకొచ్చి
లోకాన్ని పరిచయం చేస్తుంది అమ్మ..!
కనులు తెరిచిన క్షణం నుంచి చివరి దుప్పటి కప్పుకొనే వరకు బంధం కోసం కుటుంబం కోసం అందరికి ఆత్మీయత పంచి, అహర్నిశలు కష్టించి, తన ఇంటిని నందనవనం చేస్తుంది అమ్మ..!
నీడలా వెన్నంటే ఉంటూ జ్ఞానాన్ని అందించే
సరస్వతీ దేవిలా పెంచుతుంది అమ్మ..!
గురువులా లోకం పోకడలు, నవసమాజ
నిర్మా ణానికి అవసరమైన అన్ని అర్హతలు
కలిగి ఉన్న ఒక బాధ్యత గల పౌరురాలుగా,
పౌరుడిగా పెంచుతుంది అమ్మ..!
తొలి అడుగు తానై నడిపిస్తు మంత్రిగా,
మార్గదర్శిగా లోపాల్ని సరిదిద్దుతూ మన జీవితానికి పునాదులు ఏర్పరుస్తు పెంచుతుంది అమ్మ..!
పచ్చని చెట్ల మద్య గంతులు వేసే జింకపిల్లలా పెంచుతుంది అమ్మ..!
తరతరాల చరిత్రకు సాక్ష్యం అమ్మ,
అమ్మ లేకపోతే జననం లేదు. అమ్మ లేకపోతే గమనం లేదు. అమ్మ లేకపోతే సృష్టిలో జీవం లేదు. అమ్మ లేకపోతే అసలు సృష్టే లేదు".. కంటిపాపలా కాపాడే అమ్మకి మాతృ దినోత్సవ శుభాకాంక్షలతో...



మంజుల పత్తిపాటి (కవయిత్రి).
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్.
యాదాద్రి భువనగిరి జిల్లా,
తెలంగాణ రాష్ట్రం.

# పల్లవించిన అమ్మ అనురాగం!

'అమ్మను మించిన దైవం లేదు' అన్నది ఆర్యోక్తి! అదే పంథాలోనే ప్రపంచవ్యాప్తంగా అధిక సంఖ్యాకులు సాగుతూ ఉన్నారు. కళారంగం మరింతగా స్త్రీశక్తికి పెద్దపీట వేస్తూ, ముఖ్యంగా అమ్మను ఆదిశక్తిగా, ఆరాధ్యదేవతగా కొలుస్తూ ఉంటుంది. సకల కళలకు నెలవైన సినిమా రంగం మరింతగా 'అమ్మ'ను ఆరాధిస్తుంది. అమ్మ అనురాగం నేపథ్యంలో రూపొందిన అనేక చిత్రాలు భారత దేశంలో ఘనవిజయం సాధించాయి. నాటి 'ఔరత్' మొదలు నేటి 'ఛత్రపతి' దాకా ఎన్నో హిందీ చిత్రాలలో 'మదర్ సెంటిమెంట్' చోటు చేసుకొని జనాన్ని కట్టిపడేసింది. తెలుగు సినిమా రంగం సైతం తొలి నుంచీ 'అమ్మ' పాత్రకు విలువనిస్తూ సాగుతోంది. మన తొలి టాకీ చిత్రం 'భక్త ప్రహ్లాద' (1932)లోనూ మదర్ సెంటిమెంట్ కనిపిస్తుంది. అందులో భక్త ప్రహ్లాదుని హిరణ్యకశ్యపుడు చిత్రహింసలకు గురిచేస్తున్న సమయంలో తల్లి లీలావతి పడే మనోవేదనను చక్కగా తెరకెక్కించారు దర్శకులు హెచ్.ఎమ్.రెడ్డి. అప్పటి నుంచీ తల్లి, తనయుల అనుబంధంతో తెరకెక్కిన అనేక చిత్రాలు తెలుగువారిని విశేషంగా మురిపించాయి. ఇక మన తెలుగు చిత్రాల్లో అమ్మను కీర్తిస్తూ సాగిన గీతాలు సైతం జనం మదిలో ఈ నాటికీ మధురం పంచుతూ ఉండడం విశేషం!

తల్లి, తండ్రి, గురువు, దైవం – అంటూ క్రమం చెప్పారు. జన్మనిచ్చిన తల్లి అందరికంటే గొప్ప! ఆ తరువాత జన్మకు కారకులైన తండ్రి, ఆపై మనలోని చీకటిని తొలగించి విజ్ఞానజ్యోతులు వెలిగించే గురువు, అటు తరువాతే కనిపించక విశ్వమంతా నిలచిన దేవుణ్ణి గురించి చెప్పారు. అందుకే మన సినిమాల్లో 'అమ్మను దేవత'గా కొలుస్తూ పాటలు రూపొందాయి. అలాంటి వాటిలో చప్పున గుర్తుకు వచ్చేది '20వ శతాబ్దం'లోని "అమ్మను మించి దైవమున్నదా.." అన్న పాటనే! కొందరు కవులు మరింత ముందడుగు వేసి "సృష్టి కర్త ఒక బ్రహ్మ.. అతనిని సృష్టించెను ఒక అమ్మ.." (అమ్మ రాజీనామా) అన్న సత్యాన్నీ లోకానికి చాటారు. "పెదవే పలికిన మాటల్లోనే తీయని మాటే అమ్మా.." (నాని) అని కొందరు చెబితే, మరికొందరు "ఎవరు రాయగలరు.. అమ్మా అను మాట కన్న కమ్మని కావ్యం.. ఎవరు పాడగలరు అమ్మ అను రాగం కన్న తియ్యని రాగం.." (అమ్మ రాజీనామా) అంటూ సెలవిచ్చారు. అమ్మంటే ప్రాణమిచ్చే బిడ్డలు – "వంద దేవుళ్ళే కలిసొచ్చినా.. అమ్మా నీలాగా చూడలేరమ్మా.." (బిచ్చగాడు) అనీ అనగలరు.

తినగ తినగ తీపి సైతం చేదుగా మారుతుంది అంటారు. కానీ, అమ్మ అనే తియ్యనైన పదాన్ని ఎంత పలికితే అంత మధురం మన సొంతమవుతుంది. అందుకే తెలుగు సినిమాల్లో అనువైన ప్రతీ చోట అమ్మ అనురాగాన్ని కీర్తిస్తూ పాటలు రూపొందాయి. అసలు స్త్రీమూర్తి మాతృత్వంలోనే తన ఆడజన్మకు సార్థకత చూస్తుందనీ కొందరు కవులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. "మాతృత్వంలోనే ఉంది ఆడజన్మ సార్థకం.. అమ్మా అనిపించుకొనుటే స్త్రీమూర్తికి గౌరవం.." (కులగౌరవం) అంటూ సెలవిచ్చారు. "అమ్మా అమ్మా చల్లని మా అమ్మా.. త్యాగమయీ.. అనురాగమయీ.." (రైతుకుటుంబం) అంటూ కొందరు పల్లవించారు. "అమ్మ అన్నది ఒక కమ్మని మాట.. అది ఎన్నెన్నో తెలియని మమతల మూట.." (బుల్లెమ్మా – బుల్లోడు) అంటూ అమ్మ మమతలు అగణితం అంటూ కీర్తించారు. అందులోనే "దేవుడే లేడనే మనిషున్నాడు.. అమ్మే లేదనువాడు అసలే లేడు.." అంటూ దేవునికన్నా అమ్మనే మిన్న అన్న సత్యాన్నీ చాటారు. "అమ్మ ప్రేమకు మారుపేరు.. అమ్మ మనసు పూలతేరు.." (రామబాణం) అనీ ఆ తేరులో ఊరేగే తనయులనూ మన తెలుగు సినిమాలు మన ముందు ఉంచాయి.

"అమ్మా అమ్మా మాయమ్మ.. అమ్మంటేనే నువ్వమ్మా.." (అబ్బాయిగారు) అంటూ తల్లిలోనే దేవతను చూసుకొని పరవశించిపోయిన తనయులనూ వెండితెరపై చూడగలిగాం. మారే కాలంలో మారనిది ఏదైనా ఉందంటే అది అమ్మ అనురాగమనే అంటారు. అలాంటి వారు "నీవే నీవే నీవే నేనంటా.. నీవే లేక నేనే లేనంటా.." (అమ్మ నాన్న ఓ తమిళమ్మాయి) అంటూ తల్లిని ఆరాధించిన వైనాలూ కనిపించాయి.

"అమ్మా అని పిలచినా ఆలకించవేమమ్మా.." (పాండురంగ మహాత్మ్యం) అంటూ తనయులు తమ బాధలు తీర్చమని కన్నతల్లినే వేడుకున్న చిత్రాలు తెలుగువారికి తెలుసు! కనిపెంచిన తల్లే కాదు, కనికరం చూపిన వారినీ అమ్మలా గౌరవించే వారూ ఉన్నారు. దిక్కూ మొక్కూ లేని వారికి లోకమే ఓ అమ్మ. అందుకే "అమ్మా లాంటి చల్లనిది లోకం ఒక్కటే ఉందిలే.." (మానవుడు–దానవుడు) అంటూ లోకాన్ని నమ్ముకున్నారెందరో! ఇలా పలు రీతులుగా అమ్మను ఆరాధిస్తూ జనజీవనం సాగుతూ ఉంటుంది. అలాంటి సన్నివేశాలతో పలు తెలుగు చిత్రాలు తెరకెక్కాయి. అనువైన చోట అమ్మ ప్రేమను చాటుతూ, భావితరాలకు 'అమ్మ' అన్నపదంలోని తీయదనాన్ని మరింతగా అందిస్తూ రూపొందాయి. మారే కాలంలోనూ మారనిది అమ్మ ప్రేమ ఒక్కటే! కాబట్టి కంప్యూటర్ యుగంలోనూ 'అమ్మ అనురాగం' చాటుతూ మరెన్నో పాటలు జనాన్ని పలకరిస్తాయని ఆశించవచ్చు.




**సయ్యద్ ఫయాజ్ ఫాసిల్,**
**సీనియర్ పాత్రికేయులు,**
**విజయవాడ.**

## కూరపనసకు రెక్కలు...

**- రెట్టింపు ధరలతో గిరి రైతుల్లో ఉత్సాహం**

**- సేంద్రీయ పద్ధతి సాగుతో చింతపల్లి గిరిజన రైతులకు ఆదాయం పెంపు**



**చింతపల్లి, మే 10 (జనస్వరం) :** అల్లూరి ఏజెన్సీ ప్రాంతాల్లో పండే కూరపనసకు మార్కెట్లో విశేష డిమాండ్ ఏర్పడింది. ప్రత్యేకించి చింతపల్లి మండలంలో సేంద్రీయ పద్ధతుల్లో పండించిన కూర పనస ధరలు రికార్డు స్థాయికి చేరాయి. గత నెలలో 100 కిలోల ధర రూ.2000గా ఉండగా ఈ పండు ప్రస్తుతం రూ.4000 పలుకుతోంది. అంటే నెల రోజుల వ్యవధిలో ధరలు రెట్టింపయ్యాయి. ఈ ధరల పెరుగుదల గిరిజన రైతులకు కొత్త ఆశలు నూరిపోస్తోంది. ఎలాంటి రసాయనిక ఎరువులు లేకుండా, సంపూర్ణంగా సేంద్రీయ విధానంలో కూరపనసను సాగు చేస్తున్నామని, దీనివల్ల మంచి రుచి, మోటు కలిగిన పండ్లు లభిస్తున్నాయని రైతులు తెలిపారు. పండ్లకు ఉన్న మంచి డిమాండ్ మూలంగా మార్కెట్‌లో కొనుగోలుదారులు ఎక్కువగా వస్తున్నారని, తమ పంటకు న్యాయమైన ధర లభించడంతో మరోసారి సాగు విస్తరించేందుకు సిద్ధమవుతున్నామని పేర్కొన్నారు. కూరపనసకు చల్లని వాతావరణం, ఎర్ర మట్టివేళ్ళు అనుకూలంగా ఉండటంతో ఈ ప్రాంతం ప్రధాన ఉత్పత్తి కేంద్రంగా నిలుస్తోంది. చింతపల్లి, గూడెం కొత్తవీధి మండలాల నుంచి స్థానిక మార్కెట్లకు, కొంతమంది వ్యాపారులు విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు మార్కెట్లకు ఎగుమతి చేస్తున్నారు. మునుపెన్నడూ ఇంత ధర చూడలేదు. మాకు ఈసారి గణనీయమైన లాభం వస్తోంది. ఇటువంటి ధరలు లభిస్తే మరిన్ని వ్యవసాయ భూములలో కూరపనస సాగు చేయాలని ఉత్సాహంగా ఉన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వంతో పాటు వ్యవసాయ శాఖ అధికారి పర్యవేక్షణలో మార్కెట్ సదుపాయాలు, రవాణా సౌకర్యాలు మెరుగుపరిస్తే రైతులకు మరింత లాభం చేకూరుతుందన్న అభిప్రాయం గిరి రైతులలో వ్యక్తమవుతోంది.

## కృష్ణా జలాలను కాపాడుకుందాం

**ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను**




**విజయవాడ, మే 10 (జనస్వరం) :** కృష్ణా జలాలను కాపాడుకోవాల్సిన అవసరత ప్రతి ఒక్కరిపై ఉందని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు. జనసేన పార్టీ పర్యావరణ విభాగ ప్రధాన కార్యదర్శి మరియు జల బిరాదరి జాతీయ కన్వీనర్ బొల్లిశెట్టి సత్యనారాయణ, అనుమోలు గాంధీ ఆధ్వర్యంలో హంసల దీవి నుండి మొదలైన కృష్ణా జల యాత్ర శనివారం విజయవాడకి వచ్చింది. అనంతరం కృష్ణ జలయాత్ర కార్యక్రమాన్ని సామినేని ఉదయభాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా నదిని పారిశ్రామిక కాలుష్యం నుండి, ఆక్రమణల చెర లేకుండా చూడాలన్నారు. భవిష్యత్ తరాలకి కృష్ణానది నుండి సురక్షితమైన మంచి నీటిని అందించడమే లక్ష్యంగా ఈ యాత్ర ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కృష్ణానది పరివాహక ప్రాంత ప్రజలు నదిని పరిరక్షించడానికి కృషి చేయాలని సూచించారు. ఇప్పటికే చాలామంది ప్రజలు కలుషిత నీటిని తాగటం వలన అనేక రోగాలకు గురవుతున్నారని, వీటిని అరికట్టాలంటే కృష్ణానదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మహారాష్ట్ర కర్ణాటక తెలంగాణ ఆంధ్రప్రదేశ్లో కృష్ణ నది సుమారు 1400 కిలోమీటర్ల వరకు ప్రయాణం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సీ ఈ ఓ శరత్, జనసేన నాయకులు అజయ్ ఠాకూర్ వర్మ, ఎస్ఎన్ మూర్తి, కొండవీటి సంతోష్ కృష్ణ, స్టాలిన్, గన్ను శంకర్, దోమకొండ అశోక్, తిరుపతి అనూష, పోతిరెడ్డి రమణ, తేజ, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్లపూడి గ్రామంలో శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంకు

**పరిశీలించిన బొబ్బేపల్లి సురేష్ నాయుడు**



**మనుబోలు, మే 10 (జనస్వరం) :** మండలంలోని వడ్లపూడి గ్రామంలో 20 సంవత్సరాల క్రితం నిర్మించిన వాటర్ ట్యాంకు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంది. ఈ ట్యాంకు గ్రామంలోని జనవాసాల మధ్యలో ఉండటంతో ప్రమాదం సంభవించే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, సర్వేపల్లి నియోజకవర్గ జనసేన సమన్వయ కర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు శనివారం వడ్లపూడి గ్రామానికి వెళ్లి ట్యాంకు పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, గతంలో మంత్రాలయంలో ఓవర్ హెడ్ ట్యాంకు కూలిపోయి జరిగిన ప్రమాదాన్ని గుర్తుచేశారు. ఇలాంటి ఘటనా పునరావృతం కాకుండా, ఈ శిథిల ట్యాంకును వెంటనే తొలగించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ, "గ్రామస్తుల ఆందోళనను గమనించి త్వరలోనే ఈ విషయాన్ని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత అధికారులతో చర్చించి, ఈ ట్యాంకును తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం," అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంటే సుధాకర్, ఉప్పల నరసింహులు, బాబులు, శ్రీను, నరేష్, రవి, సుధా సురేష్, వెంకటేష్, వేణు, నాని తదితరులు పాల్గొన్నారు.

# అంజన్న దర్శన భాగ్యం ఎప్పుడో మరి.. ?

- నాలుగున్నరేళ్లుగా అసంపూర్తి నిర్మాణం
- నిరుత్సాహపడుతున్న భక్తులు



**పులివెందుల, మే 10 (జనస్వరం) :** వారాలు కాదు.. నెలలు కాదు.. సంవత్సరాలు గడుస్తున్నా అంజన్న ఆలయ నిర్మాణం పూర్తికాలేదు. నియోజకవర్గంలోని చక్రాయపేట మండలం రెళ్ల మడక పంచాయతీలో వెలసిన వీరాంజ నేయస్వామి దర్శన భాగ్యం ఎప్పుడు కలుగుతుందోనని భక్తులు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. నాలుగున్నరేళ్లుగా అసంపూర్తి నిర్మాణం భక్తులను నిరుత్సాహానికి గురిచేస్తోంది. ఎప్పటికి పూర్తవుతుందో అన్న ప్రశ్నకు అధికారుల వద్ద సమాధానం లేదు. కడప జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలల్లో గండిక్షేత్రం ఒకటి. ఈ ఆలయానికి పురాతన చరిత్ర ఉంది. ఇక్కడ వెలసిన వీరాంజనేయస్వామి వారిచే ప్రతి ఏటా శ్రావణమాసంలో ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. శ్రావణమాసంలో స్థానికంగానే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు విచ్చేస్తారు. ప్రాచీన కాలం నాటి గండి క్షేత్రం వెలసి ఉంది. ఆలయానికి పురాతన చరిత్ర కూడా ఉంది. పురాతన కాలం నుంచి వీరాంజనేయ స్వామి భక్తుల నీరాజనాలు అందుకుంటున్నారు. ఈ ఆలయం టీడీపీ, కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో అంచలంచలుగా అభివృద్ధి చెందింది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గండి క్షేత్రంలో భక్తులకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో మొత్తం రూ.20 కోట్ల వ్యయంతో ఆలయం అభివృద్ధికి అప్పటి సీఎం జగన్ సంకల్పించారు. అభివృద్ధితో పాటు పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అప్పటి సీఎం జగన్ సంకల్పించారు. ఆలయ పునరుద్ధరణ పనుల నిమిత్తం 2021 అక్టోబర్ నెలలో గుడి తలుపులు మూశారు. అయితే భక్తుల కోరిక మేరకు చెక్కతో రూపొందించిన హనుమంతుడి ప్రతిమను నెలకొల్పారు. జగన్ పాలన పూర్తయ్యే వరకు ఆలయం అసంపూర్తిగానే ఉంది. కాగా ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది, అధికారం చేపట్టి దాదాపు 11 నెలలు కావస్తున్నా ఆలయ నిర్మాణంలో ఆవగింజంత అభివృద్ధి కూడా కనిపించలేదని భక్తులు గగ్గోలు పెడుతున్నారు. ఇదిలా ఉండగా రెండు వారాల క్రితం ఆలయ అభివృద్ధి కోసం ప్రొద్దుటూరు విచ్చేసిన దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామానారాయణరెడ్డిని ఆలయ అధికారులు కలుసుకున్నారు. సుమారు రూ.10కోట్లు నిధులు విడుదల చేయాలని మంత్రిని అధికారులు కోరారు. ఇందుకు మంత్రి కూడా సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. ఇటీవల నాలుగు రోజుల క్రితం బీజేపీ నాయకులు కూడా గండిక్షేత్రాన్ని సందర్శించారు. ఆలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని వారు ఆలయ అధికారులకు విన్నవించారు. మరి అధికార యంత్రాంగం ఎలా స్పందిస్తుందో దేవుడికే తెలియాలి. గట్టిగా రెండునెలలు గడిస్తే శ్రావణ మాసం రానుంది. మరి ఈ ఏడాది శ్రావణ మాసోత్సవాలకు ఆలయ నిర్మాణం పూర్తవుతుందా అంటే స్పష్టత లేదు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించి ఆలయ నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని భక్తులు కోరుతున్నారు.

## మౌలిక సదుపాయాల కొరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తా : కార్పొరేటర్



**శేరిలింగంపల్లి, మే 10 (జనస్వరం) :** డివిజన్‌లో గల మాధవ హిల్స్ 2, శిల్పా వ్యాలీ ఇటీవల జరిగిన ఎన్నికల్లో భాగంగా నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ వారు నల్లగండ్లలోని వెర్టెక్స్ కింగ్స్టన్ పార్క్ కార్పొరేటర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్‌ని శాలువతో ఘనంగా సత్కరించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యులను ఉద్దేశించి నూతనంగా ప్రెసిడెంట్‌లుగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీ ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు జవాబుదారీగా పని చేస్తున్నట్లు తెలిపారు. అసోసియేషన్ వారి విజ్ఞప్తి మేరకు సీసీ రోడ్డు, ఐమాస్ లైట్స్ తదితర డిమాండ్లను సానుకూలంగా స్పందిస్తూ సాయిశక్తుల కృషి చేస్తానన్నారు. పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణను గాడిలో పెట్టాలని ఆ విభాగాల అధికారులను ఫోన్‌లో ఆదేశించారు. అనంతరం మాధవ హిల్స్, శిల్పా వ్యాలీ అభివృద్ధిలో భాగంగా మౌలిక సదుపాయాల కొరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, మాధవ హిల్స్-2 ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ గోపిచంద్, జాయింట్ సెక్రటరీ విజయ్ కుమార్, మెంబర్స్ సంతోష్, రామచంద్రారెడ్డి, వెంకట్, శిల్పావ్యాలీ జనరల్ సెక్రటరీ భవాని, ఎగ్జిక్యూటివ్ మెంబర్ శివాపొడిశెట్టి, జాయింట్ సెక్రటరీ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అటవీ ప్రాంతాల్లో అక్రమాలకు చెక్

- సిగినాపల్లి, గుర్రాలగొంది అటవీ ప్రాంతంలో బేస్ క్యాంపులు ఏర్పాటు
- అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ వెంకటరాజు





**చింతపల్లి, మే 10 (జనస్వరం) :** చింతపల్లి అటవీ డివిజన్ పరిధిలో అటవీ సంరక్షణకు సంబంధించి కీలక చర్యలు చేపట్టారు అటవీ శాఖ అధికారులు అక్రమ కార్యకలాపాలను అడ్డుకునే ఉద్దేశంతో విస్తృత స్థాయిలో భద్రతా ఏర్పాట్లను చేపట్టినట్లు అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ అధికారి దేవరాజు. వెంకటరాజు తెలిపారు. ఈ కార్యాచరణ డివిజనల్ అటవీ అధికారి వై.వి. నరసింహారావు ఆదేశాల మేరకు, చింతపల్లి అటవీ అధికారి బి.అప్పారావు పర్యవేక్షణలో కొనసాగుతోంది. రంగురాళ్ల అక్రమ తవ్వకాలను అరికట్టేందుకు సిగినాపల్లి, గుర్రాలగొంది ప్రాంతాల్లో ప్రత్యేక బేస్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఇటువంటి చర్యల ద్వారా నిఘాను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. విలువైన టేకు వృక్ష సంపదను పరిరక్షించేందుకు కీలక రహదారులపై స్ట్రైకింగ్ ఫోర్స్ బలగాలతో రాత్రివేళల్లో గస్తీలు ఏర్పాటు చేశామన్నారు. అనుమానాస్పద వాహనాలపై కఠిన తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాత్రి వేళల్లో అడవుల్లో అనుమానాస్పదంగా సంచరించడం, వన్యప్రాణులను వేటాడటం వంటి అక్రమ చర్యలు చట్టరీత్యా తీవ్రమైన నేరాలుగా పరిగణిస్తామని ఆయన హెచ్చరించారు. ఎవరికైనా అటవీ నేరాలపై సమాచారం ఉంటే వెంటనే అటవీ అధికారులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అడవులు మానవాళికి జీవనాధారాలు. వాటి రక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు. అటవీ నేరాలపై అధికారులు కఠినంగా వ్యవహరిస్తారని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించమని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, స్ట్రైకింగ్ ఫోర్స్ సభ్యులు పాల్గొన్నారు.

## యువతకు ఉచిత శిక్షణ



**భీమడోలు, మే 10 (జనస్వరం) :** జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఏపీఎస్ఎస్‌డీసీ ద్వారా శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల, భీమడోలులో ఆఫీస్ అసిస్టెంట్, డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులో మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు స్కిల్ డెవలప్మెంట్ ఏలూరు జిల్లా అధికారి ఎన్.జితేంద్ర బాబు తెలిపారు. పదో తరగతి ఆ పైన ఉత్తీర్ణులైన వారు 18 నుంచి 35 ఏళ్ల లోపు వారు అర్హులని తెలిపారు.

## అంగన్వాడి కేంద్రాల్లో మాతృ దినోత్సవ వేడుకలు





**దెందులూరు, మే 10 (జనస్వరం) :** మండలంలో ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో మాతృ దినోత్సవ వేడుకలు సెక్టార్ సూపర్వైజర్లు చిట్టమ్మ, శ్రీదేవి, పద్మభూషణం ఆధ్వర్యంలో నిర్వహించారు. మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐసీడీఎస్ పెదపాడు ప్రాజెక్టు పరిధిలో గల మండలంలోని పోతునూరు సెక్టార్ దోసపాడు గ్రామంలో మాతృదినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రీస్కూల్ పిల్లల తల్లులు, అంగన్వాడీ కార్యకర్తలు పి అనితకుమారి, సిహెచ్ మేరి రత్న, సెక్టర్ సూపర్వైజర్ హాజరైయ్యారు.

## వీర జవాన్ మురళి నాయక్‌కు అశ్రునివాళి



**పులివెందుల, మే 10 (జనస్వరం) :** పాకిస్థాన్‌తో జరుగుతున్న ఆపరేషన్ సింధూర్‌లో ప్రాణాలర్పించి అమరుడైన తెలుగు జాతి ముద్దుబిడ్డ వీర జవాన్ మురళి నాయక్‌కు శనివారం పాత ఎమ్మెల్యే కార్యాలయంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైసీపీ పట్టణ అధ్యక్షులు హాల్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్ కిషోర్, కోడి రమణ, వైసీపీ రాష్ట్ర నూరు భాషా సంఘం అధ్యక్షులు ఓతురు రసూల్, పార్టీ నాయకులు పద్మనాభ రెడ్డి, నియోజకవర్గ ఆర్టీఐ అధ్యక్షులు మారుతి మోహన్ రెడ్డి, వాకా మోహన్ రంగ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అమరుడైన మురళి నాయక్ వీరత్వాన్ని కొనియాడుతూ, ఆయన త్యాగం స్ఫూర్తిదాయకమని వారు వ్యాఖ్యానించారు. మురళి నాయక్ కుటుంబానికి పార్టీ తరపున పూర్తి మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**పులివెందుల, మే 10 (జనస్వరం) :** స్థానిక పాత ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో నివాసముంటున్న ప్రతాప్ అనే వ్యక్తి తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల వివరాల ప్రకారం.. ప్రతాప్ పట్టణంలో పెయింట్ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. శుక్రవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలు ప్రసవం సురక్షితం

**చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రి ప్రసూతి వైద్య నిపుణురాలు వాసవి**



**చింతపల్లి, మే 10 (జనస్వరం) :** ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే గర్భిణులు ప్రసవం చేయించుకోవడం తల్లీబిడ్డల ఆరోగ్యానికి ఎంతో సురక్షితమని ప్రసూతి వైద్య నిపుణురాలు డాక్టర్ ఎస్.వాసవి తెలిపారు. స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలో నిర్వహించిన ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ మొత్తం 190 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు, అల్ట్రాసౌండ్ స్కాన్లు నిర్వహించామన్నారు. ప్రతి గర్భిణీ గర్భకాలంలో కనీసం ఒక్కసారి స్కానింగ్ చేయించుకోవడం ఎంతో ముఖ్యం. దీని ద్వారా జటిలతలు లేదా ప్రమాదకర పరిస్థితులను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు తీసుకోవచ్చు అని ఆమె వివరించారు. గర్భిణులు సకాలంలో ఆరోగ్య తనిఖీలు చేయించుకోవాలని, పోషకాహారం తీసుకుంటూ ఉండాలని సూచించారు. ప్రసవ సమయం సమీపిస్తే, పురిటి నొప్పులు వచ్చేదాకా వేచి ఉండకుండా, పది రోజులు ముందే స్థానిక గర్భిణుల వసతి గృహంలో చేరాలని తెలిపారు. అక్కడ వారికీ అవసరమైన అన్ని సౌకర్యాలు, నివాసం, ఆహారం, వైద్య సహాయం అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఇళ్లలో ప్రసవం చేయడం తల్లీబిడ్డల ఆరోగ్యానికి ముప్పుగా మారొచ్చు. అందుకే ప్రతి గర్భిణీ ప్రభుత్వ వసతి గృహ సేవలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఇందిరా ప్రియాంక, వైద్య అధికారులు భారతి, లావణ్య, ఇతర వైద్యులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## 20న దేశవ్యాపిత సార్వత్రిక సమ్మె విజయవంతం చేయండి

**ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు**




**ఏలూరు, మే 10 (జనస్వరం) :** ఈ నెల 20న దేశవ్యాప్తంగా జాతీయ కార్మిక సంఘాలు తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఏలూరు జిల్లా కార్యదర్శి బజంత్రీ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శనివారం నగర కార్పొరేషన్ పరిధిలో ఉన్న 17వ సర్కిల్ కార్యాలయం వద్ద సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని కోరుతూ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న భజంత్రీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఆప్కాస్ ఉద్యోగ కార్మికులకు కనీస వేతనాలు రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగ, కార్మికుల సమస్యలను సత్వరం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ రంగంలో రాజకీయ జోక్యాలు అధికమయ్యాయని, పలుచోట్ల కార్మికుల తొలగింపు ప్రక్రియ చేపడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వాలు మారితే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బంది తొలగింపు చేపడతామని ఎన్నికల్లో ఏమైనా తెలిపారా..? అని ప్రశ్నించారు. మున్సిపల్ రంగంలో ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నంబరు 36 ప్రకారం వేతనాల పెంపు జరపాలని డిమాండ్ చేశారు. ఈ నెల 20న జాతీయ కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో యూనియన్ సభ్యులు ఏ.ప్రసాదు, బట్టు నాగబాబు, కనకరాజు, లోకేంద్ర, చిరంజీవి, శ్యామ్ కుమార్, మీసాల చంద్రమౌళి, రత్న కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అంధుల ఆశ్రమంలో అన్నదానం



**పులివెందుల, మే 10 (జనస్వరం) :** పట్టణంలోని అందుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పాత్రికేయుడు గుంట కృష్ణ కుమార్ (కిట్టు) తండ్రి విశ్రాంతి ఉపాధ్యాయుడు గుంట వెంకటసుబ్బయ్య నాలుగో వర్ధంతి సందర్భంగా శనివారం అందులో ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు. తన తండ్రి కూడా సామాజిక సేవ చేసుకుంటూ ఉపాధ్యాయ వృత్తిలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా అన్నదాన కార్యక్రమం చేయడం జరిగిందని ఆయన కుమారుడు పేర్కొన్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు గుంట విజయమ్మ, గుంట మధుసూదన్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శాశ్వత అన్నదాన పథకానికి విరాళం




**శ్రీశైలం, మే 10 (జనస్వరం) :** శ్రీభ్రమరాంభ మల్లికార్జునస్వామి వార్ల దేవస్థానం భక్తుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి శనివారం విజయవాడకు చెందిన టి.శోభ రూ.1, 00,116ల విరాళం మొత్తాన్ని సహాయ కార్యనిర్వాహణాధికారి జి.స్వాములుకు అందజేశారు. దాతకు విరాళానికి తగు రసీదు శ్రీస్వామివార్ల జ్ఞాపిక, లడ్డు ప్రసాదాలను అందజేశారు.

## దెందులూరు గ్రామ టీడీపీ గ్రామ కమిటీ నియామకం

**ఏకగ్రీవంగా నియమించిన పార్టీ పెద్దలు**

**కొండయ్య చౌదరి, ఇప్పిలి వెంకటేశ్వరరావు**



**దెందులూరు, మే 10 (జనస్వరం) :** టీడీపీని క్షేత్రస్థాయిలో మరి ంత బలోపేతం చేసేందుకు పార్టీ నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసుకొని స్థానిక గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల టీడీపీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు), టీడీపీ సీనియర్ నేత మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వీరమాచినేని ప్రభాకర్, స్థానిక క్లస్టర్ ఇంచార్జ్ గారపాటి కొండయ్య చౌదరి, టీడీపీ సీనియర్ నేత ఇప్పిలి వెంకటేశ్వరరావు యాదవ్, గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ, ఏపీ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్‌లు అన్నారు. టీడీపీ గ్రామ అధ్యక్షులుగా కొల్లిపర్ల త్రినాథ్, వేణు భాస్కర్, ఉపాధ్యక్షులుగా ఎంద్రపాటి కానుక, జనరల్ సెక్రటరీగా బత్తిన వెంకట రమేష్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా బేతాళ పాపారావు మక్క సింహాచలం దుంగల గోపి సెక్రటరీలుగా చింతకుంట శివాజీ, పి లక్ష్మణరావు మరీదు తులసీరామ్, ట్రెజరర్‌గా రుద్రబోయిన వీర్రాజులను గ్రామ టీడీపీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

# కూటమి గౌరవ సభలో కౌరవుడు పల్లా శ్రీనివాస్

- తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ సంచలన ఆరోపణ
- నారా లోకేష్ అండగా ఉన్నారనే భ్రమలో పల్లా అండ్ కో చెలరేగి పోతున్నారు
- అక్రమార్కులను నారా లోకేష్ దూరంగా ఉంచుతారు
- ఒకవేళ అక్రమార్కులను ప్రోత్సహిస్తే లోకేష్‌పై యుద్ధానికి "తెలుగు శక్తి" వెనకాడదు
- మీడియా సమావేశంలో తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ స్పష్టీకరణ



**విశాఖపట్నం, మే 10 (జనస్వరం) :** వైసీపీ దుర్మార్గపు పాలనలో అప్పటి ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు శాసనసభలో మాట్లాడుతూ.. ఇది గౌరవ సభ కాదు కౌరవ సభ అని ఆందోళన వ్యక్తం చేశారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ గుర్తు చేసుకున్నారు. అయితే కూటమి ప్రభుత్వంలో కొనసాగుతున్న గౌరవ సభలో కూడా ఒక కౌరవుడు ఉన్నారని.. ఆ కౌరవుడు మరెవరో కాదు ఏపీ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ అని సంచలనాత్మకమైన ఆరోపణ చేశారు. నగరంలోని బీచ్ రోడ్‌లో శనివారం మధ్యాహ్నం హెూటల్ అంబికా శ్రీ గ్రీన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీకి కోవర్టుగా వ్యవహరిస్తూ గాజువాకలో అరాచకాలను సృష్టిస్తున్న పల్లా శ్రీనివాస్ దురాగతాలపై విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ అధ్యక్ష స్థానం నుంచి, పార్టీ నుంచి కూడా పల్లాను తొలగించాలని సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. పల్లాతో పాటు అతని అనుచరులు తమ వెనుక.. నారా లోకేష్ ఉన్నారని ప్రచారం చేసుకుంటున్నారన్నారు. తనకు తెలిసినంత వరకు అరాచకాలు, అన్యాయాలకు పాల్పడే వారిని నారా లోకేష్ ఎంత మాత్రం ప్రోత్సహించరని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఒకవేళ నారా లోకేష్ కూడా అక్రమార్కులకు కొమ్ము కాస్తే అతనిపై కూడా తెలుగు శక్తి యుద్ధం చేసేందుకు వెనుకాడదని పేర్కొన్నారు. తెలుగు శక్తి ఎప్పుడూ కూడా ప్రజల వెంటే ఉంటుందని, అక్రమాలను అన్యాయాలను ప్రశ్నిస్తూనే ఉంటుందన్నారు. తనకు పదవులు ముఖ్యం కాదని ప్రజల సమస్యల పరిష్కారమే ముఖ్యమని పేర్కొన్నారు.

**త్వరలోనే బి.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ :**
తమ దివంగత తండ్రి బి.వి.రామారావు ఆశయ సాధన లక్ష్యంగా బి.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపిస్తానని.. తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ప్రకటించారు. తెలుగు ప్రజల ఆరాధ్య నాయకుడు సమైఖ్య ఆంధ్రప్రదేశ్‌కు రెండుసార్లు సీఎంగా పనిచేసిన అన్న నందమూరి తారక రామారావు జయంతి రోజున బి.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలను ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకురాలు కే.రత్నకుమారి, వేగి రాధాకృష్ణ, డాక్టర్ కే.సురేష్ బాబు, వి.వంశీ బాబు, కే.పరమేష్, పి.లోకేష్, పీతల అప్పారావు, అంబర్ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

## దెందులూరు తెలుగు యువత అధ్యక్షుడిగా బాలకృష్ణ (బాలు) యాదవ్ నియామకం



**దెందులూరు, మే 10 (జనస్వరం) :** నియోజకవర్గానికి ముఖ్య కేంద్రంగా నిలిచిన దెందులూరు గ్రామ తెలుగు యువత అధ్యక్షుడిగా టీడీపీ యువ నాయకుడు, దెందులూరు గ్రామపంచాయతీ వార్డు నెంబర్‌కు చెందిన బుర్లే బాలకృష్ణ (బాలు) యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని మండల టీడీపీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు), క్లస్టర్ ఇంచార్జ్ గారపాటి కొండయ్య చౌదరి, పార్టీ సీనియర్ నేత ఇప్పిలి వెంకటేశ్వరరావు యాదవ్, మాజీ జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ వీరమాచినేని ప్రభాకర్‌లు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ యువత అధ్యక్షుడిగా ఎంపికైన బాలకృష్ణ మాట్లాడుతూ, "టీడీపీని గ్రామ స్థాయిలో బలోపేతం చేస్తూ, పార్టీ ఆదేశాలను నిబద్ధతతో పాటిస్తూ, అందరిని సమన్వయం చేసుకుంటూ పనిచేస్తాను. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మార్గదర్శకత్వంలో, మండల, గ్రామ పార్టీ ఆదేశాలకు అనుగుణంగా పార్టీని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తాను" అని హామీ ఇచ్చారు.

## ప్రపంచమంతా ప్రకృతి వ్యవసాయం వైపే..



**పులివెందుల, మే 10 (జనస్వరం) :** ప్రపంచమంతా ప్రకృతి వ్యవసాయం వైపే చూస్తోందని డివిజన్ ఎండీ భాస్కర్ రెడ్డి అన్నారు. లింగాల మండలం కామసముద్రం, ఇంటి ఓబయపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా పీఎండీఎస్ పైన రైతులకు అవగాహన కల్పిస్తూ గ్రామస్థాయి ర్యాలీలు నిర్వహించి అనంతరం ఉత్తమ రైతులకు సన్మానాలు చేశారు. ఈ సందర్భంగా డివిజన్ ఎంటి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపైన రైతులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. రసాయనాలు వాడడం వలన భూమిలో ఉన్న పోషకాలని నశించిపోయాయని, భూమి సారాన్ని కోల్పోయి నిస్సారం అయిపోయాయని తెలిపారు. అదే విధంగా పురుగులు తెగుళ్లకు విపరీతమైన విషపూరితమైన మందులు పిచికారి చేయడం వలన అవి మనం ఆహార రూపంలో మనం తీసుకోవడం వలన ఆరోగ్యం దెబ్బతింటుందని తెలిపారు. ప్రతి ఒక్క రైతు ప్రకృతి వ్యవసాయాన్ని అనుసరించి ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రపంచానికి అందించాలని పెట్టుబడిని తగ్గించుకుని దిగుబడులు పెంచుకోవాలన్నారు. భూమిసారాన్ని పెంచుకోవడం కోసం పీఎండీఎస్ నవ ధాన్యాలు ఖాళీగా ఉన్న భూములు విత్తుకొవాలని, వాటి ద్వారా భూమికి కావాల్సిన పోషకాలను ప్రధాన పంటకు అందిస్తాయన్నారు. ఇందులో భాగంగా రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది యూనిట్ ఇంచార్జ్ జయ నాయక్, మోడల్ మేకర్స్ రాము, యామినీ లత, ఎన్ఎఫ్ ఇన్ జోసఫ్, ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్, వెలుగు సిబ్బంది వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## వీర జవాన్ మురళి నాయక్‌కి నివాళులు



**తనకల్లు, మే 10 (జనస్వరం) :** కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బిఎస్ మక్బూల్ ఆదేశాల మేరకు తనకల్లు మండల నాయకులు, కొక్కంటి క్రాస్ నాయకులు వైసీపీ మండల కన్వీనర్ అశోక్ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద వీర జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ అశోక్ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దేశం కోసం దేశ ప్రజల కోసం ప్రాణాలర్పించడం అన్నది చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. అలాగే ఆయన మాట్లాడుతూ తన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తనకల్లు మండలం వైసీపీ ఎంపీటీసీలు, బిఎస్ కలం, సానే శంకర్ రెడ్డి, బయ రెడ్డి, హరినాథ్ రెడ్డి, ముస్తఫా, మహమ్మద్ ఇగ్బల్, రవి కుమార్, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని నివాళులు అర్పించారు

## మానవత్వం చాటుకున్న కర్రా జయ సరిత

**పేద కుటుంబానికి ఆర్థిక సహాయం**




**పాలకొల్లు, మే 10 (జనస్వరం) :** పట్టణంలో కోర్టు పక్కగా టీ కొట్టు పెట్టుకుని జీవనోపాధి పొందుతున్న ఈశ్వరమ్మ, రమణమ్మ అనే ఇద్దరు తల్లి కూతుళ్లు, కొంతకాలంగా టీ బండి పెట్టుకుని జీవనం సాగిస్తున్నారు. అయితే ఆర్థిక ఇబ్బందుల కారణంగా పెట్టుబడి లేక వ్యాపారం నిలిచిపోయింది. సదరు తల్లి కూతుళ్ల ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న విషయాన్ని, పాలకొల్లుకు చెందిన ప్రముఖ అడ్వకేట్ జి.వి.సుబ్బారావు, రాష్ట్ర వైసీపీ మహిళా విభాగం ప్రదాన కార్యదర్శి కర్రా జయ సరిత దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై స్పందించిన కర్రా జయ సరిత, ఆ ఇద్దరికి జీవనోపాధిగా ఉన్న టీ వ్యాపారం తిరిగి ప్రారంభం చేసుకోవడానికి చేయూతనిచ్చారు. అప్పటికప్పుడే రూ.5వేల రూపాయల ఆర్థిక సహకారం అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు, మున్సిపల్ విభాగం అధ్యక్షులు జోగి వెంకటేశ్వరరావు, మామిడి శెట్టి చిట్టిబాబు, దేవ రాజేష్, వీరా మల్లికార్జునుడు, గుమ్మాపు సూర్య వర ప్రసాద్, కుమారి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు

## జవాన్ మురళీ నాయక్ ప్రాణత్యాగాన్ని దేశం ఎప్పటికీ మరచిపోదు

- చిందిన ప్రతీ భారతీయుని రక్తం బొట్టుకి ప్రతీకారం తీర్చుకుంటాం
- ఆపరేషన్ సింధూర్‌కి భారతీయుల సంపూర్ణ మద్దతు
- ప్రాణాలకు తెగించి పోరాడుతున్న సైనికులకు 140 కోట్ల భారతీయులు అండగా ఉన్నారు
- అమరుడైన మురళీ నాయక్‌కు కన్నీటి నివాళులర్పించిన జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి



**గుంటూరు, మే 10 (జనస్వరం) :** ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా జమ్మూ కాశ్మీర్ లో జరుగుతున్న యుద్ధంలో నేలకొరిగిన తెలుగుతల్లి ముద్దుబిడ్డ వీర జవాన్ మురళీ నాయక్ ప్రాణత్యాగాన్ని దేశం ఎప్పటికీ మరచిపోదని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. 140 కోట్ల మంది ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతూ దేశ సరిహద్దుల్లో పోరాడుతున్న సైనికులకు ప్రతీ భారతీయుడు ఋణపడి ఉంటారన్నారు. శనివారం శ్రీనివాసరావుతోటలోని రామనామక్షేత్రం వద్ద నున్న భారతమాత విగ్రహం వద్ద జవాన్ మురళీ నాయక్‌కు కూటమి నేతలు కన్నీటి నివాళులర్పించ్చారు. మురళీ నాయక్ లాంటి దేశభక్తుడికి జన్మనిచ్చిన శ్రీరామ్ నాయక్, జ్యోతి భాయ్‌లకు యావత్ భారత దేశం అండగా నిలుస్తుందన్నారు. ఆపరేషన్ సింధూర్‌కి దేశ ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తుందన్నారు. పహల్గాంలో చిందిన ప్రతీ రక్తపు బొట్టుకి ప్రజలు ప్రతీకారాన్ని కోరుకుంటున్నారన్నారు. ఉగ్రవాదులకు పాకిస్తాన్ నిలయమైందని, ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకలించాల్సిన సరైన సమయం ఇదేనన్నారు. భారత్ చేస్తున్న యుద్ధం ఉగ్రవాదం మీదేనన్నారు. ఈ క్రమంలో భారత్ చేస్తున్న దాడులతో పాకిస్తాన్ కకావికాలం అయిందన్నారు. ఈ యుద్ధంతో అన్నివిధాలా పాకిస్తాన్ కుప్పకూలిపోయిందని అయినా దానికి సిగ్గురావటం లేదన్నారు. మరోవైపు పాకిస్తాన్ దాడుల్ని భారత్ సైనికులు సమర్ధవఃంతగంగా తిప్పికొట్టిందని హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచ శాంతికి పెనుసవాలుగా మారిన పాకిస్తాన్ ఉగ్రవాదంపై ప్రపంచ అగ్ర దేశాలు కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆళ్ళ హరి అన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో కూటమి నేతలు జూపూడి భవాని, విమలాదేవి, వడ్డే సుబ్బారావు, నందూరి స్వామి, స్టూడియో బాలాజీ, చింతకాయల సాయి, బద్రి, బాలు, రమేష్, ఆలా గోవింద్, శివన్నారాయణ, బద్రి నారాయణ, ఇల్లా చిరంజీవి, షంషేర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన యువ నాయకుడు హుస్సేన్ ఖాన్ పుట్టినరోజు వేడుకలు




**విజయనగరం, మే 10 (జనస్వరం) :** జనసేన పార్టీ యువ నాయకుడు హుస్సేన్ ఖాన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబా మెట్ట ప్రాంతంలోని ఏటీకే వెలుగు వృద్ధాశ్రమంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం వృద్ధాశ్రమ నివాసితులకు ప్రత్యేక అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు చక్రవర్తి, జనసేన వీర మహిళ పుష్పకుమారి, పార్టీ కార్యకర్తలు కొండేటి రమణ, భవాని, అనంత్ హాజరయ్యారు. పుట్టినరోజు వేడుకల్లో హుస్సేన్ ఖాన్ కుటుంబ సభ్యులు కూడా పాల్గొని వృద్ధాశ్రమ వాసులతో కలిసి సంతోషాన్ని పంచుకున్నారు. వృద్ధులను ఆదరించి, సేవా కార్యక్రమాల ద్వారా పుట్టినరోజును విజయవంతంగా జరుపుకోవడం అందరినీ అలరించింది. హుస్సేన్ ఖాన్ సేవా దృక్పథం యువతకు ప్రేరణగా నిలుస్తుందని పాల్గొన్న వారంతా అభిప్రాయపడ్డారు.

## కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌కు విశేష స్పందన



**వీరులపాడు, మే 10 (జనస్వరం) :** గ్రామాల్లో క్రికెట్ ఆడగలిగే శక్తి సామర్థ్యాలు ఉన్నా అవకాశాల లేక మరుగున పడిపోతున్న క్రీడాకారులకు ప్రోత్సాహం కల్పించేందుకు మండల స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడంపై క్రీడాకారులు ఆనందం వ్యక్తం చేశారు. ఎంపీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌కు మొదటి రోజే ఎనిమిది జట్లు పాల్గొని విశేష స్పందన చూపించాయి. జమ్మవరం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో జరుగుతున్న ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో శనివారం జరిగిన మ్యాచ్‌లు ప్రతిభను ప్రతిబింబించాయి. ప్రారంభ మ్యాచ్‌లో జమ్మవరం నుంచి సీబీసీసీ అల్లూరు జట్టు, లెవన్ లైన్స్ జమ్మవరం జట్టును 54 పరుగుల తేడాతో ఓడించింది. అనంతరం జరిగిన రెండో మ్యాచ్‌లో ఎంబీసీసీ యూత్ దొడ్డదేవరపాడు జట్టు, ఆర్సీబీ తాటిగుమ్మి జట్టుపై 52 పరుగుల తేడాతో విజయం సాధించింది. మూడో మ్యాచ్‌లో ఎస్ఆర్ యూత్ పొన్నవరం జట్టును ఎదుర్కొన్న ఆర్సీసీ యూత్ జయంతి జట్టు 7 వికెట్ల తేడాతో గెలిచింది. అదే రోజు నాలుగో మ్యాచ్‌లో జుజ్జూరు జైభీమ్ యూత్ జట్టును లెవన్ హిట్టర్స్ జమ్మవరం జట్టు 58 పరుగుల తేడాతో ఓడించింది. క్రీడాకారుల ప్రతిభను చూసి ప్రేక్షకులు సంబరాలు చేశారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులు ఎంపీ కేశినేని శివనాథ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామీణ యువతకు అవకాశాలు కల్పిస్తూ, క్రీడా అభిరుచిని పెంపొందించేందుకు ఏర్పాటు చేసిన ఈ టోర్నమెంట్ ఆదివారం కూడా లీగ్ మ్యాచ్‌లతో కొనసాగనుంది. ఈ సందర్భంగా పంచాయతీ ఛాంపియన్స్ యర్రంరెడ్డి ప్రదీప్ కుమార్, కట్ట సునీల్, సింగి సురేష్, కొప్పుల రాము, ఆవులదొడ్డి హనుమంతరావు, కారం శ్రీనివాసరావు తదితరులు మ్యాచ్‌లను పర్యవేక్షించారు. జమ్మవరం, బోడవాడ గ్రామాల ప్రజలు, యువకులు భారీ సంఖ్యలో హాజరై మ్యాచ్‌లను ఉత్సాహంగా వీక్షించారు.

## టీటీడీ ఉద్యోగులకు హెల్మెట్ల పంపిణీ



**తిరుమల, మే 10 (జనస్వరం) :** టీటీడీ ఉద్యోగులకు టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు శనివారం ఉదయం స్థానిక ఆయన క్యాంపు కార్యాలయంలో హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ తిరుమల నుండి తిరుపతికి వచ్చే టీటీడీ ఉద్యోగులకు ప్రయాణ సమయంలో భద్రత కల్పించడంలో భాగంగా హెల్మెట్లు పంపిణీ చేయాలని నిర్ణయించామన్నారు. ఉద్యోగులకు హెల్మెట్లు పంపిణీ చేసేందుకు గుంటూరుకు చెందిన జలాది రఘురామ్, ఢిల్లీకి చెందిన కేసీఎన్ హెల్మెట్ల తయారీ సంస్థ అధినేత నవీన్ ముందుకు వచ్చారని తెలిపారు. ఇందులో భాగంగా మొదటి విడతగా సుమారు రూ.5 లక్షలు విలువైన 555 హెల్మెట్లు విరాళంగా ఇచ్చారని చెప్పారు. 15 రోజుల్లో మరో 500 హెల్మెట్లు విరాళంగా ఇస్తారని చెప్పారు. వీటిని పరిశీలించి బాగున్నాయని తెలిపితే మరో ఐదు వేల హెల్మెట్లు అందిస్తారని తెలియజేశారు. కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు శాంతా రామ్, వీజీవోలు రామ్ కుమార్, సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మురళీ నాయక్ వీర మరణాన్ని జాతి మరచిపోదు



**పెనుగొండ, మే 10 (జనస్వరం) :** ఆపరేషన్ సిందూర్‌లో శత్రు మూకలతో గట్టిగా పోరాడి వీర మరణం పొందిన జవాన్ మురళీ నాయక్ త్యాగాన్ని భారత జాతి ఎన్నడూ మరచిపోదని జనసేన పార్టీ నేతలు పేర్కొన్నారు. జమ్ము కశ్మీర్ సరిహద్దుల్లో దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. సత్యసాయి జిల్లా, పెనుగొండ నియోజకవర్గం, గోరంట్ల మండలం కల్లి తండాకు చెందిన మురళీ నాయక్ స్వగృహానికి చేరుకున్న అనంతపురం జిల్లా జనసేన నాయకులు నివాళులర్పించారు. వీర జవాన్ తల్లిదండ్రులు జ్యోతి బాయి, శ్రీ శ్రీరామ్ నాయక్‌ని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి, జిల్లా కార్యదర్శి సురేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్, జిల్లా కార్యక్రమాల కమిటీ సభ్యుడు పి. వెంకటేష్, గోరంట్ల మండల అధ్యక్షుడు సంతోష్, పెనుగొండ నియోజకవర్గ జనసేన నాయకులు శ్రీనివాసులు, అనిల్, తిరుపాల్, నాగేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ 35వ డివిజన్‌లో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాల కిట్ల పంపిణీ

**విజయవాడ, మే 10 (జనస్వరం) :** పశ్చిమ నియోజకవర్గం 35వ డివిజన్‌లో శనివారం క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేసిన సభ్యులకు జనసేన క్రియాశీలక సభ్యత్వ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ పంపించిన ప్రత్యేక సందేశాన్ని కూడా వారికి అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు ప్రదీప్ రాజు సుమన్ నాయక్, తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# పిసిరిమామిడి అంగన్వాడి ఆయా నియామకంలో పారదర్శకత కొరత

- సబ్ కలెక్టర్‌కి అప్పలమ్మ ఫిర్యాదు
- విచారణకు ఆదేశాలు



**చింతపల్లి, మే 10 (జనస్వరం) :** మండలంలోని పిసిరిమామిడి అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ ఆయా ఉద్యోగం భర్తీ ప్రక్రియలో పారదర్శకత పాటించలేదని వంతల అప్పలమ్మ ఆరోపించారు. శుక్రవారం జరిగిన మీ కోసం-ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశంలో ఆమె ఈ విషయాన్ని సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. చింతపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ ఆయా పోస్టు భర్తీ సందర్భంగా అర్హత ఉన్న అభ్యర్థులను నిరాధారంగా తిరస్కరించారని ఆమె వాపోయారు. అవసరమైన అర్హతలు కలిగి ఉన్నా, పదవ తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్ లేని కారణంగా, అనుమానాస్పద అంగీకార పత్రం అందించినట్లు తెలిపారు. ఆ పత్రాన్ని మా సర్టిఫికెట్లు తీసుకెళ్లినప్పటికీ వాటిని పరిశీలించకుండా తిరస్కరించడం అన్యాయం ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తర్వాత కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని వివరించడంతో మరో మారు దరఖాస్తు చేసుకోవాలని ఐసీడీఎస్ అధికారులు సూచించారని. అంగన్వాడి ఉద్యోగాలకు ఇంటర్వ్యూకు పిలిపించుకొని, అయినా చివరికి మాకు న్యాయం చేయలేదని ఆమె వాపోయారు. ఈ నియామక ప్రక్రియను పునఃపరిశీలించి, అర్హులైన అభ్యర్థులకే అవకాశాలు కల్పించాలని, తప్పుడు విధానాలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. సబ్ కలెక్టర్ స్పందిస్తూ, ఐసీడీఎస్ అధికారులు విచారణ చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్టు సమాచారం. ఐసీడీఎస్ అధికారులు అంగన్‌వాడీ నియామకాల్లో తలెత్తిన ఆరోపణలపై సమగ్ర విచారణ చేసి తప్పులు ఉంటే సరిచేస్తామని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి జి వెంకటరమణి హామీ ఇచ్చారు. గ్రామీణ మహిళలకు జీవనోపాధి కల్పనలో అంగన్‌వాడీ ఉద్యోగాలు కీలకంగా మారుతున్న తరుణంలో, ఇటువంటి నియామకాల్లో పూర్తి పారదర్శకత ఉండాలంటూ ఆమె డిమాండ్ చేశారు.

## భారత్ - పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో దేశ సైనికుల విజయానికి ప్రత్యేక పూజలు



**ఏలూరు, మే 10 (జనస్వరం) :** భారత్ – పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో, సైనికులకు దైవబలం తోడవ్వాలని, దేశ నాయకత్వానికి విజయమే కలగాలని జనసేన శ్రేణులు పలు క్షేత్రాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనసేన పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం ఏలూరులోని శ్రీ గంగా పార్వతీ సమేత జరాపహరేశ్వర స్వామి, శ్రీ మహిషాసుర మర్ధిని అమ్మవారి ఆలయంలో ఆర్టీసీ జోనల్ చైర్మన్, నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి రెడ్డి అప్పలనాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అర్చనలు జరిపారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ, "ఆపరేషన్ సిందూర్"లో భారత త్రివిధ దళాల సాహసోపేత చర్య ప్రపంచానికి భారత్ ధైర్యాన్ని చాటిందన్నారు. ఉగ్రవాద సంస్థ జైషే మొహమ్మద్ ప్రధాన కార్యాలయాన్ని ధ్వంసం చేయడం, పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతంలోని ఉగ్రవాద శిబిరాలపై ఖచ్చితమైన దాడులు చేయడం చరిత్రలో నిలిచిపోతాయన్నారు. భారతదేశం టెర్రరిజానికి పూర్తిగా వ్యతిరేకమని, ఈ విజయానికి దేశ ప్రజల మద్దతు అపారంగా ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ ఉగ్రవాదంపై ఉక్కు పాదం మోపుతోందని, అభివృద్ధి చెందిన దేశాలకంటే భారత్ ఆర్థిక వ్యవస్థ మరింత మెరుగ్గా కొనసాగుతోందని పేర్కొన్నారు. "భారత జవాన్లు ధైర్యంగా పోరాడుతున్నారు, వారి వీరత్వం యువతలో దేశభక్తిని నూరిపోస్తోంది," అన్నారు. కాశ్మీర్ లో ఉగ్రవాదులు అమాయక పర్యాటకులపై దాడి చేసిన దారుణాన్ని గుర్తు చేస్తూ, కేంద్రం చేపట్టిన చర్యలు సముచిత ప్రతిస్పందనగా అభివర్ణించారు. అనంతపురం జిల్లాకు చెందిన వీర జవాన్ మురళి నాయక్ దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేయడం బాధాకరమని పేర్కొని, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబానికి జనసేన తరపున ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీనరేష్, నాయకులు రెడ్డి గౌరీ శంకర్, వీరంకి పండు, బోండా రాము నాయుడు, కూనిశెట్టి మురళీకృష్ణ, కోలా శివ, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు. వీర మహిళలు కావూరి వాణిశ్రీ, తుమ్మపాల ఉమాదుర్గ, యడ్లపల్లి మమతా తదితరులు కూడా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా "భారత్ మాతాకీ జై," "వందేమాతరం," "మేరా భారత్ మహాన్" వంటి నినాదాలతో వాతావరణం దేశభక్తి పరిమళించింది.

## జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి నివాళులు

**రాష్ట్ర కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ నేతృత్వంలో నివాళి కార్యక్రమం**



**విజయవాడ, మే 10 (జనస్వరం) :** దేశ రక్షణలో వీరమరణం పొందిన జవాన్ మురళి నాయక్ సేవలకు నివాళులర్పించారు. శనివారం ఎన్టీఆర్ జిల్లా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అందరూ "జోహార్ మురళి నాయక్" అంటూ గగనభేధి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ, 25 ఏళ్ల వయసులో దేశ రక్షణ కోసం తన ప్రాణాలు అర్పించిన మురళి నాయక్ త్యాగాన్ని భారత జాతి మరువదన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఆపరేషన్ సిందూర్‌లో మురళి నాయక్ వీర మరణం పొందారని తెలిపారు. ఆయన ప్రాణత్యాగం యావత్ భారత ప్రజలకు స్ఫూర్తిగా నిలుస్తుందని, మురళి నాయక్ లాంటి వీర జవాన్ల త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా, సీఎం చంద్రబాబు మురళి నాయక్ తల్లిదండ్రులతో మాట్లాడి వారిని ఓదార్చినట్లు, వీర కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా వీర జవాన్ కుటుంబానికి మద్దతుగా ఉంటుందని వెల్లడించారు. మురళి నాయక్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరాం ప్రసాద్ గౌడ్, ఎన్టీఆర్ జిల్లా బీసీ గౌడ సాధికారిక కన్వీనర్ పామర్తి కిషోర్ బాబు, నాయకులు గొల్లపూడి నాగేశ్వరరావు, కోడూరు ఆంజనేయ వాసు, జాస్తి సురేష్, దేవరపల్లి ఆంజనేయులు, యార్లగడ్డ రమేష్, మన్నెం పోతరాజు, గుమ్మడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలి

**ముత్యాలమ్మ ఆలయంలో జన సైనికులు ప్రత్యేక పూజలు**



**చింతపల్లి, మే 10 (జనస్వరం) :** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో ఇటీవల జరిగిన ఉగ్ర వాదుల దాడి దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళనకు గురి చేసిన విషయం విదితమే. ఈ దాడికి భారత సైన్యం ప్రతి చర్యగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని కోరుతూ భక్తిశ్రద్ధలతో చింతపల్లి మండలంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం స్థానిక శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో జనసేన పార్టీ మండల యువజన అధ్యక్షుడు గాజుల శ్రీను ఆధ్వర్యంలో ఈ పూజలు ఘనంగా నిర్వహించారు. ఉగ్రవాదుల దాడులకు తగిన ప్రతీకారం తీసుకునే ధైర్యసాహ సాలను భారత జవానులకు దీవించాలని ఆకాంక్షిస్తూ భక్తులు అమ్మవారిని పూజించారు. ఈ సంద ర్భంగా పూజల్లో పాల్గొన్న యువకులు "భారతమాతకి జై", "జై జవాన్" నినాదాలతో ముత్యాలమ్మ ఆలయం ఆవరణంలో మార్మోగించారు. భారత్ ఉగ్రవాదానికి తగిన బుద్ధి చెప్పగలదన్న విశ్వాసాన్ని వారు వ్యక్తం చేశారు. ప్రత్యేక పూజల అనంతరం జనసైనికులు దేశ భద్రత కోసం తమ మద్దతు ప్రకటిస్తూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తమ మనసులోని భావాలను ప్రదర్శించారు. దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించే జవాన్లకు జనసేన యువత తమ సంఘీభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వీరేంద్ర, చైతూ, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ల గౌరవ వేతనాల విడుదలపై సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు

**టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాసు**




**పులివెందుల, మే 10 (జనస్వరం) :** సీఎం చంద్రబాబు పాస్టర్ల గౌరవ వేతనాల విడుదలపై తెలుగు దేశం పార్టీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామిదాసు కృతజ్ఞతలు తెలిపారు. పులివెందులలోని టీడీపీ కార్యాలయంలో వేంపల్లె మండల పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, లింగాల మండల అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డిలతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈటె స్వామిదాసు మాట్లాడారు. ఈ సందర్భంగా ఈటె స్వామిదాసు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నేతృత్వంలో క్రైస్తవుల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, గత ఏడాది జూలై నుండి నవంబర్ వరకు పెండింగ్‌లో ఉన్న ఏడున్నర నెలల గౌరవ వేతనాన్ని విడుదల చేయడం అభినందనీయమని తెలిపారు. పాస్టర్ల ఖాతాల్లో ఒక్కొక్కరికి రూ.35,000 చొప్పున జమ చేసినట్లు తెలిపారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడే క్రైస్తవ సమాజానికి పూర్తి మద్దతు లభిస్తుందని, సంక్షేమ పథకాల అమలులో టీడీపీ ముందుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి పాటించడంలో క్రైస్తవుల స్థానం కూడా ముఖ్యమని చెప్పారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, వీరి కోసం క్రైస్తవులు ప్రార్థనలు చేయాలని పిలుపునిచ్చారు. త్వరలోనే నూతన ఎన్రోల్మెంట్ నోటిఫికేషన్ విడుదలవుతుందని పేర్కొంటూ, పాస్టర్లు తమ చర్చిలకు సంబంధించిన డాక్యుమెంట్లను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో పాస్టర్లు డేవిడ్ రాజు, జె.కృపరాజ్, సెక్రటరీ దేవరాజు తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, చంద్రబాబు సహాయానికి తమ అంతరాంతరాల నుండి కృతజ్ఞతలు తెలుపుతూ, ఆయన్ను ప్రత్యేక ప్రార్థనలు చేస్తామని పేర్కొన్నారు.

## పోలీసు సిబ్బందికి హెల్మెట్ల పంపిణీ



**ప్రత్తిపాడు, మే 10 (జనస్వరం) :** స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా సహకారంతో నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో గత వారం రోజులుగా గ్రామ దేవత వేగులమ్మ తల్లి జాతర మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ జాతర మహోత్సవాలు ఏగులమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ వెలుగుల నాని, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సహకరించిన పోలీస్ సిబ్బందికి ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు పోలీస్ సిబ్బందికి, వాహన చోదకులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎస్ లక్ష్మి కాంతం, మండల జనసేన యువ నాయకులు గోపిశెట్టి శ్రీను, అంబటి బుజ్జి, పత్రి రమణ, ముత్యాల రాంబాబు, పోలీసు సిబ్బంది గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## పెరికేగూడెంలో శ్రీ విఘ్నేశ్వర స్వామి సేవలో ఎమ్మెల్యే





**మండవల్లి, మే 10 (జనస్వరం) :** మండలంలోని పెరికేగూడెం గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించబడిన శ్రీ ఆది విఘ్నేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలలో భాగంగా శనివారం ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికి పూలమాలలతో దుశ్శాలవాలతో సత్కరించారు. అనంతరం అర్చకులు వేదమంత్రాలతో అర్చనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ ఆది విఘ్నేశ్వర స్వామి వారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని కోరుకున్నారు. ఆలయాన్ని ఇంత అధునాతనంగా నిర్మించిన కమిటీ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విట్టల్ రావు, బొర్రా చలమయ్య, పరసా ఏడుకొండలు, నారగాని కొండ, సజ్జ బాబి, తోట లక్ష్మి, పిండి నాగాంజనేయులు, బొర్రా సత్యనారాయణ, బోయిన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్‌పై యుద్ధంలో విజయం సాధించాలని ప్రత్యేక పూజలు



**కిర్లంపూడి, మే 10 (జనస్వరం) :** భారతదేశం పాకిస్తాన్‌పై విజయం సాధించాలని మండల బీజేపీ అధ్యక్షులు శరకనం రాజు బాబు ఆధ్వర్యంలో మండలంలోని పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల బీజేపీ నాయకులు ఈ పూజా కార్యక్రమాలు పాల్గొని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మరింత బలం చేకూర్చే లా ఆ దైవాజ్ఞ ఉండాలని పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలి తిరుపతి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కిర్లంపూడి వన దుర్గమ్మ దేవాలయంలో రామకృష్ణాపురం శ్రీరాముడి ఆలయంలో భారతదేశం, పాకిస్తాన్ యుద్ధం జరుగుతున్న సందర్భంగా మన భారతదేశం విజయం సాధించాలని మన ప్రధాని నరేంద్ర మోడీ ఆ యుద్ధాన్ని ఎదుర్కొనే శక్తిని, ఆరోగ్యనివ్వలని, పూజలు, భజనలు నిర్వహించామని మండల బీజేపీ అధ్యక్షులు శరత్నం రాజబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా బీజేపీ అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు, బీజేపీ మండల అధ్యక్షులు శరకణం రాజబాబు, గోనేడ ఎంపీటీసీ, బీజేపీ నాయకులు అల్లు శివరామకృష్ణ, బీజేపీ నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొల్లేరు గ్రామాల్లో కేఎస్‌ఎస్ సభ్యులు ఏర్పాటు



**కైకలూరు, మే 10 (జనస్వరం) :** మండలంలోని కొల్లేరు లంక గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ కుటుంబ సాధికార సారధి సభ్యులను మండల పార్టీ అధ్యక్షులు పెనుమత్స త్రినాధ రాజు సమక్షంలో వడ్డీ సాధికార సమితి కన్వీనర్ భలే యేసు రాజు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ కుటుంబ సాధికార సారదుల నియామకంపై పార్టీ రాష్ట్ర నాయకత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చి అమలు చేస్తోందని, కుటుంబ సాధికార సారధులు చాలా కీలకమని చెప్పారు. పార్టీలో ఏ స్థాయిలో పదవులు పొందాలన్నా, అదేవిధంగా నామినేటెడ్ పదవులు పొందాలన్నా కచ్చితంగా కుటుంబ సాధికారిక సారథిగా నమోదై ఉండాలని పేర్కొన్నారు. ప్రతి 60 ఓట్ల రేంజ్‌కు ఇద్దరు కుటుంబ సాధికార సారధులు ఉండాలని చెప్పారు. స్టేట్ కమిటీ, పార్లమెంట్ కమిటీ, నియోజకవర్గ కమిటీ, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ ఉండాలన్నా కచ్చితంగా కుటుంబ సాధికార సారదులుగా తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. ప్రతి 30 ఓట్లకు కుటుంబ సాధికార సారదులు పూర్తి బాధ్యత తీసుకోవాల్సి ఉంటుందన్నారు. కుటుంబ సాధికార సారధులుగ నియమించబడే వారికి తప్పనిసరిగా మెంబర్‌షిప్ ఉండాలని, వారికి కేటాయించిన ఓటర్లకు కుటుంబ సాధికార సారదులు నిరంతరం అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు.

## బాలుడిని బలిగొన్న బియ్యం డబ్బా

- సరదాగా ఆడుకోబోతే... మూతపడి ఊపిరి ఆగింది
- కంచికచర్లలో ఘటన.. కన్నీరుమున్నీరవుతున్న తల్లిదండ్రులు

**కంచికచర్ల, మే 10 (జనస్వరం) :** కంచికచర్ల అరుంధతీకాలనీకి చెందిన ఉలవలపూడి పవన్, సరస్వతి దంపతులకు ఇద్దరు కుమారులు. పవన్ ఒక ప్రైవేట్ కంపెనీలో సెక్యూరిటీ గార్డుగా పని చేస్తుండగా, సరస్వతి ఇంటి వద్ద టైలరింగ్ చేస్తోంది. నిరుపేదలు కావటంతో రెక్కల కష్టంతో కుటుంబాన్ని పోషిస్తున్నారు. కుమారులిద్దరికీ పెద్ద చదువులు చెప్పించి, ఉన్నతమైన భవిష్యత్తు అందించాలన్న లక్ష్యంతో స్థానిక ఇంగ్లీషు మీడియం స్కూలులో చదివిస్తున్నారు. పెద్దకుమారుడు రెండో తరగతి, చిన్న కుమారుడు వినయ్ కుమార్(7)కు ఒకటో తరగతి పూర్తైంది. వేసవి సెలవుల కోసం పెద్ద కుమారుడు బంధువుల ఇంటికి వేరే గ్రామం వెళ్లాడు. రెండు రోజుల్లో జరగనున్న పవన్ తండ్రి సంస్మరణ కార్యక్రమం నిమిత్తం ఇంటిని శుభ్రం చేయాలనుకున్నారు. శుక్రవారం పవన్ కంపెనీకి వెళ్లగా, ఇంట్లో సామన్లు ఇంటిపైన (రూఫ్) పెట్టి సరస్వతి ఇల్లు శుభ్రం చేస్తుంది. ఆడుకునేందుకు మధ్యాహ్నం మూడు గంటల సమయంలో చిన్న కుమారుడు వినయ్‌కుమార్ ఇంటిపైకి వెళ్లాడు. ఆడుకుంటూ సరదాగా బియ్యం డబ్బాలో కూర్చోగానే మూత పడటంతో పాటుగా గొళ్లెం కూడా ఆటోమేటిక్‌గా పడింది. అభం శుభం తెలియని వినయ్ ఎంత ప్రయత్నించినప్పటికీ గొళ్లెం ఊడలేదు. మూత బిగుసుకుపోవటంతో ఒకవైపు డబ్బాలో గాలి తగలటం లేదు. మరోవైపు స్టెయిన్‌లెస్ స్టీల్ డబ్బా కావటంతో ఎండ తీవ్రతకు బాగా వేడెక్కింది. ఊపిరాడక పోవటంతో కొద్ది నిమిషాల వ్యవధిలోనే వినయ్ విగతజీవిగా మారిపోయాడు. వేడికి చర్మం కూడా ఎర్రగా కమిలిపోయింది. సాయంత్రమైనప్పటికీ చిన్న కుమారుడు ఇంటికి రాకపోవటంతో తల్లి సరస్వతి కంగారు పడుతూ ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు, బంధువులకు, స్థానికులకు తెలిపింది. అందరూ చుట్టు పక్కల పరిసరాలతో పాటుగా సమీప గ్రామాల్లో గాలించినప్పటికీ ఆచూకీ తెలియలేదు. శుక్రవారం రాత్రి ఏడు గంటల సమయంలో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. కంటిమీద కునుకు లేకుండా, అన్న పానీయాలు లేకుండా వినయ్ కోసం వెదుకుతూనే ఉన్నారు. అయితే అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఇంటిపైకి వెళ్లి బియ్యం డబ్బా తెరిచి చూడగా అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న కుమారుడు చలనం లేకుండా విగతజీవిగా కనిపించాడు. వెంటనే స్థానికులు స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి, అక్కడి నుంచి నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. అప్పటికే వినయ్ మృతి చెందాడని వైద్యులు చెప్పగానే తల్లిదండ్రులు పవన్, సరస్వతి గుండెలు పగిలేలా రోదిస్తూ కుప్పకూలిపోయారు. శనివారం నందిగామలో పోస్టు మార్టం అనంతరం వినయ్ భౌతికకాయాన్ని ఇంటికి తీసుకువచ్చారు. ఈ ఘటన ప్రతి ఒక్కరిని కంటతడిపెట్టించింది. సాయంత్రం అంత్య క్రియలు నిర్వహించారు.

## రేపు గిరి ప్రదక్షిణ

**విజయవాడ, మే 11 (జనస్వరం) :** ప్రతి పౌర్ణమినాడు నిర్వహించే గిరిప్రదక్షణ మా సవారీ ఉత్సవాన్ని సోమవారం నిర్వహిస్తున్నట్టు ఆలయ ఈవో శీనా నాయక్ శనివారం తెలిపారు. ఆరోజు ఉదయం 5.55 గంటలకు ఘాట్‌రోడ్డులోని టోల్‌గేట్ వద్ద ఉన్న కామధేను అమ్మవారి ఆలయం వద్ద నుంచి గిరిప్రదక్షిణ ప్రారంభమవుతుందని తెలిపారు. ఘాట్‌రోడ్ అమ్మవారిగుడి, కుమ్మరిపాలెం సెంటర్, విద్యాధరపురం, పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, బ్రాహ్మణవీధి నుంచి తిరిగి ఇంద్రకీలాద్రికి చేరుతుందని ఈవో వివరించారు. భక్తులు పా ల్గొనాలని ఆయన సూచించారు.

## అరకులోయలో ఘనంగా వెంకన్న కల్యాణోత్సవాలు

- ఉభయ దేవేరులతో ఊరేగిన స్వామివారు
- ఘనంగా ముగిసిన మహోత్సవం



**అరకులోయ, మే 10 (జనస్వరం) :** అరకులోయలో వేంకటేశ్వర స్వామి కల్యాణమహోత్సవాలు శనివారం రాత్రి ముగిశాయి. శ్రీదేవి, భూదేవి సహిత వేంకటేశ్వరస్వామి వారి కల్యాణోత్సం గురువారం రాత్రి వైభవంగా జరిగిన విషయం విదితమే. శనివారం స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ఆభరణాలు, పూలతో అలంకరించి, ప్రత్యేక వాహనంలో అరకులోయ పట్టణంలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ, ఉత్సవ కమిటీ చైర్మన్లు పెట్టెలి దాసుబాబు, సివేరి బాలకృష్ణ, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఊరేగింపు సందర్భంగా పలువురు కళాకారులు తమ కళానైపుణ్యాన్ని ప్రదర్శించారు. మెయిన్ రోడ్డుపై ఏర్పాటు చేసిన వేదికలపై నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.